ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 15.08.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు దేశ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నారు.
2. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ఒకే సంకల్పంతో , ఏకతాటిపై నడిస్తే అన్ని అడ్డంకులను అధిగమించి 2047 నాటికి మనదేశం 'వికసిత్ భారత్ 'గా ఆవిర్భవిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
3. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రేపటి నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు పర్యటిస్తారు.
4. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు కొత్త ఢిల్లీలో జాతీయ చీడ పురుగుల సర్వైలెన్స్ వ్యవస్థ (NPSS)ని ప్రారంభించారు.

## PM INDEPENDENCE DAY

దేశ వ్యాప్తంగా ఈరోజు 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుం టున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ ఉదయం ఢిల్లీ లోని ఎర్రకోట ప్రాకారంపై నుంచి జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఎర్రకోట ప్రాకారాల నుండి జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి , దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ఒకే సంకల్పంతో, ఏకతాటిపై నడిస్తే అన్ని అడ్డంకులను అధిగమించి 2047 నాటికి మనదేశం 'విక్షిత్ భారత్ 'గా ఆవిర్భవిస్తుందని అన్నారు. మన దేశం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, సాంకేతిక స్వయం సమృద్ధిని పెంపొందించే లక్ష్యంతో సెమీకండక్టర్ ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామిగా ఎదగడానికి భారతదేశం నిబద్ధత తో ఉందని అన్నారు . వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో హరిత ఉద్యోగాల ప్రాముఖ్యతను కూడా

ఆయన నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే భాగ్యం కల్పించిన ప్రతి అమరవీరునికి, స్వాతంత్ర్య సమరయోధుడికి దేశం రుణపడి ఉంటుందని అన్నారు. యువత , రైతులు, మహిళలు, గిరిజనులతో సహా సమాజంలోని ప్రతి వర్గాల ప్రజలు బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనల్ సివిల్ కోడ్‌కు బదులుగా సెక్యులర్ సివిల్ కోడ్ రావాలని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. బంగ్లాదేశ్ గురించి , బంగ్లాదేశ్‌లో పరిస్థితిపై పొరుగు దేశంగా భారతదేశం ఆందోళన చెందుతోందని ప్రధాన మంత్రి అన్నారు. ఆ దేశంలో వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొంటాయని నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**VP-INDEPENDENCE DAY**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పౌరులందరికీ వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధంఖర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముఖ్యమైన రోజు న్యాయం , స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆదర్శాల వేడుక, ఇది మన శక్తివంతమైన, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యానికి పునాదిగా మిగిలిపోయిందని సోషల్ మీడియా పోస్ట్‌లో ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి పౌరులందరూ కృషి చేయాలని ధన్కడ్ కోరారు.

NSD

**SHAH - PM ADDRESS**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం వి కసిత్, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పానికి ప్రతిబింబంగా ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారు. గత పదేళ్ల విజయాల స్ఫూర్తితో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలనే నిబద్ధతను ప్రధా నమంత్రి ప్రసంగం తెలియజేస్తోందని సామాజిక మాధ్యమ పోస్ట్ లో అమిత్ షా అన్నారు. బలమైన భారతదేశాన్ని నిర్మించేందుకు దేశ ప్రజలందరూ ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు.

NSD

## PM- UAE PM-I-DAY WISHES

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధాన మంత్రి మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ఈరోజు 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతదేశానికి శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం గర్వంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటోందని , ఇది భారతదేశ అద్భుతమైన అభివృద్ధి ప్రస్థానానికి నిదర్శనమని ఆయన ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తన శుభాకాంక్షలు తెలియజేస్తూ , ఇరు దేశాల మధ్య స్నేహాన్ని బలోపేతం చేయడానికి, ద్వైపాక్షిక సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి , రెండు దేశాల మధ్య శాశ్వత భాగస్వామ్యానికి యుఎఇ అంకితభావంతో ఉందని అన్నారు. కాగా, శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ ప్రధానమంత్రికి నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## NSD

## PM-OLYMPIC CONTINGENT

ఈరోజు కొత్త ఢిల్లీలోని తన నివాసంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొన్న భారత ఒలింపిక్ బృందా న్ని కలుసుకుని సంభాషించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి, డాక్టర్ మన్సుఖ్ మాండవియా , భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు PT ఉష కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పారిస్ ఒలింపిక్స్ లో భారత అథ్లెట్లు మొత్తం ఆరు పతకాలు సాధించారు . మను భాకర్, సరబ్జోత్ సింగ్, స్వప్నిల్ కుసాలే, భారత పురుషుల హాకీ జట్టు, నీరజ్ చోప్రా పతకాలు సాధించిన వారిలో ఉన్నారు.

## NSD

## EVE- VP VISIT

ఉప రాష్ట్రపతి జగదీప్ ధ న్కడ్ రేపటి నుంచి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లలో రెండు రోజుల పర్యటనకు రానున్నారు. రేపు మొదటిరోజు ఉప రాష్ట్రపతి హైదరాబాద్‌లోని కన్హ శాంతి వనాన్ని సందర్శి స్తారు. రెండవ రోజు ఆంధ్రప్రదేశ్ లోని, నెల్లూరులో అక్షర విద్యాలయ క్యాంపస్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ , స్వర్ణ భారత్ ట్రస్ట్ , ముప్పవరపు ఫౌండేషన్‌లను

సందర్శిస్తారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**NSD**

**JAISHANKAR - KUWAIT**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈనెల 18న కువైట్‌లో అధికారిక పర్యటనకు వెళ్లనున్నారు. తన పర్యటన సందర్భంగా, డాక్టర్ జైశంకర్ కువైట్ విదేశాంగ మంత్రి అబ్దుల్లా అలీ అల్-యాహ్యా తో పాటు దేశ అధినేతను కలు సుకుంటారు. డాక్టర్ జైశంకర్ పర్యటన లో భాగంగా ఇరు దేశాల మధ్య రాజకీయ , వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, భద్రత, సాంస్కృతిక వ్యవహారాలు, దౌత్యవేత్తలు, ప్రజల మధ్య సంబంధాలతో సహా పలు ద్వైపాక్షిక సంబంధాలను ఇరుపక్షాలు సమీక్షిస్తాయి. పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రాంతీయ , అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరు పక్షాలు అభిప్రాయాలను పంచుకోనున్నాయి.

**NSD**

**NPSS-SHIVRAJ**

కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు కొత్త ఢిల్లీలో జాతీయ చీడ పురుగుల సర్వైలెన్స్ వ్యవస్థ (NPSS)ని ప్రారంభించారు. NPSS ద్వారా రైతులు వివిధ రకాల క్రిమిసంహారకాలు , పురుగుమందులను తెలుసుకుని వాటి హానికరమైన ప్రభావం నుండి తమ పంటలను కాపాడుకోగలుగుతారని చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా చౌహాన్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిదారులైన పలువురు రైతులతో కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాదాపు 5 వందల మంది రైతులు పాల్గొన్నారు. ఇటీవల, కేంద్ర ప్రభుత్వం 109 అధిక దిగుబడిని ఇచ్చే , వాతావరణాన్ని తట్టుకోగల, బయో-ఫోర్టిఫైడ్ వంగడాలను విడుదల చేసింది.

**NSD**

**THAILAND PRIME MINISTER**

థాయ్‌లాండ్ కు నూతన ప్రధానమంత్రిని ఎన్నుకునేందుకు పార్లమెంటు ఓటింగ్‌లో తమ పార్టీ నాయకురాలు పేటోంగ్‌టార్న్ షినవత్రాను నామినేట్ చేయనున్నట్లు పాపులిస్ట్ ఫ్యూ థాయ్ పార్టీ ఈరోజు తెలిపింది. నైతిక ఉల్లంఘున కు పాల్పడ్డారన్న కేసులో కోర్టు ఆదేశం తో మాజీ ప్రధానమంత్రి స్రెట్టా థావిసిన్ ను తొలగించి న తర్వాత ఈ చర్య తీసుకున్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఓటింగ్ లో పేటోంగ్‌టార్న్ నామినేషన్ ఆమోదం పొందినట్లయితే, ఆమె థాయ్‌లాండ్‌కి రెండవ మహిళా ప్రధానమంత్రి అవుతారు. ఆమె తండ్రి , అత్త తర్వాత షిన్వత్రా కుటుంబం నుండి ఆమె దేశానికి మూడవ నాయకురాలు కానున్నారు.

**NSD**

**ASSAM SEARCH OPERATION**

అస్సాంలో, నిషేధిత ఉగ్రవాద సంస్థ ఉల్ఫా రాష్ట్రంలో 24 చోట్ల బాంబులు అమర్చినట్లు ప్రకటించడంతో భద్రతా బలగాలు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సోదాలు నిర్వహించాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. గౌహతి తో సహా కొన్ని చోట్ల అనుమానాస్పద సామాగ్రి దొరి కిందని డీజీపీ జీపీ సింగ్ తెలిపారు. వాటిని ఫోరెన్సిక్ పరీక్షకు పంపినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల బాంబులు అమర్చినట్లు నిషేధిత సంస్థ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి సామాగ్రిని గుర్తించారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఈ సందర్భంగా కోరారు.

NSD

**PM - AURVINDO**

తత్వవేత్త, ఆలోచనాపరుడు, ఆధ్యాత్మిక నాయకుడు అరబిందో జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... జాతీయ మేల్కొలుపుపై శ్రీ అరబిందో ఉద్ఘాటన తరాలకు స్ఫూర్తినిస్తుంద ని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

NSD

## PM-PREZ NAVROZ

ఈరోజు పార్సీ నూతన సంవత్సరం , నవ్ రోజ్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పౌరులందరికీ, ముఖ్యంగా పార్సీ సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. నవ్రోజ్ పండగ ఆనందం, ఉత్సాహం, విశ్వాసానికి ప్రతీక అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. పార్సీ సమాజ కృషి ద్వారా దేశాభివృద్ధిలో గణనీయంగా పెరిగిందని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, నవ్ రోజ్ పండగ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నవ్రోజ్ పండగ ఆనందం, విజయం, ఆరోగ్యాన్ని సమృద్ధిగా తీసుకురావాలని నరేంద్రమోదీ సామాజిక మాధ్యమంలో ఆకాంక్షించారు.

NSD

## MARKETS CLOSED HOLIDAY

పబ్లిక్ హాలిడే దృష్ట్యా ఈరోజు దేశీయ మార్కెట్లు పనిచేయలేదు. రేపు మార్కెట్లు లావాదేవీలు పునఃప్రారంభిస్తాయి. ఇదిలా ఉండగా , నిన్నటి అస్థిర త్వ సెషన్‌లో మార్కెట్లు స్వల్పంగా లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ 149 పాయింట్లు అంటే 0.19 శాతం లాభపడి 79,105 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 5 పాయింట్లు లాభపడి 24,143 వద్ద ముగిసింది.

**NSD**

## PM INDEPENDENCE DAY

The Nation is celebrating the 78th Independence Day today. Prime Minister Narendra Modi led the country in paying tributes to the martyrs and freedom fighters, by hoisting the National Flag from the ramparts of the iconic Red Fort. Addressing the nation from the ramparts of Red Fort this morning, the Prime Minister outlined India's commitment to become a global leader in semiconductor production, aiming to reduce dependency on imports and enhance technological self-sufficiency. The Prime Minister said that India will become 'Viksit Bharat' by 2047 by overcoming all obstacles if the 140 crore people of the country resolve and move together in one direction. He also emphasized the importance of green jobs in India's efforts to combat climate change. Mr Modi said, the nation is indebted to every martyr and freedom fighter, as they gave everyone the

privilege of breathing freely. He highlighted that people from every section of society, including youth, farmers, women and tribal people kept fighting against slavery.

The Prime Minister stressed that the country should have a secular Civil Code instead of Communal Civil Code. On Bangladesh, the Prime Minister said that as a neighbouring country, India is concerned regarding the situation in Bangladesh. He hoped that normalcy is restored at the earliest.

**PKM EP-I 15.08.2024**

**PM-PREZ NAVROZ**

President Droupadi Murmu has greeted all citizens, especially to the people from the Parsi community, on the occasion of Parsi New Year, Navroz today. In her message, the President said that Navroz is a symbol of happiness, zeal and faith. President Murmu said, the Parsi community has significantly contributed in the development of the nation through their hard work. Prime Minister Narendra Modi also extended wishes to countrymen on the occasion. In a social media post, Mr Modi wished that this Navroz would bring an abundance of joy, success and wonderful health. He also wished for the bonds of brotherhood in the country to continue to be deepened.

**SAKLEN/1841**

**SANJIO DP-I 15.08.2024**

**PM - AURVINDO**

Prime Minister Narendra Modi today paid homage to the revered philosopher, thinker, and spiritual leader Sri Aurobindo, on the occasion of his birth anniversary. In a social media post, Mr Modi said, Sri Aurobindo emphasis on national awakening keeps inspiring generations.

**<><>DIPENDRA/1404**

**SANJIO DP-I 15.08.2024**

**SHAH - PM ADDRESS**

Union Home Minister Amit Shah has described Prime Minister Narendra Modi's address on the occasion of 78th Independence Day as a reflection of government's resolve towards building a Viksit and Aatmanirbhar Bharat. In a social media post, Mr Shah said, Prime Minister's

address shows commitment to take the country forward inspired by the successes of last ten years. He urged all the countrymen to take a pledge to build a strong India.

**<><>DIPENDRA/1340**

**SANJIO DP-I 15.08.2024**

**VP-INDEPENDENCE DAY**

Vice President Jagdeep Dhankhar has extended greetings to all citizens on the occasion of the 78th Independence Day. In a social media post, the Vice President said, this momentous day is a celebration of the ideals of justice, liberty, equality, and fraternity which remain the bedrock of our vibrant and the largest democracy in the world. Mr Dhankhar asked all citizens to work hard to achieve the goal of Viksit Bharat by 2047. **<><>SAKLEN/1341**

**PKM :: KAVITA EP-I 15.08.2024**

**EVE- VP VISIT**

Vice-President Jagdeep Dhankhar will be on a two-day visit to Telangana and Andhra Pradesh from tomorrow. On the first day of his visit, Mr. Dhankar will visit Kanha Shanti Vanam in Hyderabad, Telangana. During the second day of visit, the Vice President will visit Akshara Vidyalaya Campus and Skill Development Centre, the Swarna Bharat Trust and the Muppavarapu Foundation at Nellore in Andhra Pradesh. Later in the day, he will preside as the Chief Guest at the 23rd Anniversary Celebrations of Swarna Bharat Trust, Venkatachalam in Andhra Pradesh.

**<><>RAHISUDDIEN/1712**

**PKM EP-I 15.08.2024**

**NPSS-SHIVRAJ**

Union Minister of Agriculture and Farmers Welfare, Shivraj Singh Chauhan today inaugurated the National Pest Surveillance System (NPSS) in New Delhi. Mr Chauhan highlighted that through NPPS, the farmers will be able to know different types of insecticides and pesticides and save their crops from their harmful effect. On the occasion Mr Chauhan also interacted with many farmers who are the beneficiaries of the various schemes being implemented by the Central Government. Around Five Hundred farmers were present in the event. Recently, the Central Government released One Hundred Nine high-yielding, climate-resilient, and bio-fortified crop varieties.

**<><>ANAND/SAKLEN/BHANU/1709**

**PKM EP-II 15.08.2024**

**THAILAND PRIME MINISTER**

Thailand's Populist Pheu Thai Party today said it will nominate its party leader, Paetongtarn Shinawatra, in a Parliament vote for the country's new leader. The moves comes after former Prime Minister Srettha Thavisin was removed by a court order over an ethical violation. If Ms. Paetongtarn is approved by Parliament's vote, which is scheduled for tomorrow, she will become Thailand's second Woman Prime Minister, and the country's third leader from the Shinwatra family after her father and her aunt Yingluck Shinawatra. Mr. Srettha was ousted yesterday after less than a year in office. The Constitutional Court found him guilty of a serious ethical breach regarding his appointment of a Cabinet member who was jailed in connection with an alleged bribery attempt.

<><><>**KSG/NET/1728 Hrs**

**PKM :: KAVITA EP-I 15.08.2024**

**PM- UAE PM-I-DAY WISHES**

Prime Minister of United Arab Emirates Mohammed bin Rashid Al Maktoum today wished India on the occasion of 78th Independence Day. In a social media post, the United Arab Emirates Prime Minister said that India proudly marks its 78th Independence Day, today, which is a testament to the nation's incredible developmental journey. Extending his wishes to Prime Minister Narendra Modi, he said that the UAE remains dedicated to reinforcing friendship, advancing bilateral cooperation, and fostering strong bonds across all facets of enduring partnership between two countries. Prime Minister Narendra Modi thanked the UAE Prime Minister for wishes. In response to the UAE Prime Minister' post, Mr. Modi said that the UAE Prime Minister's personal commitment to strong ties between India and UAE is commendable. Prime Minister Modi extended wishes that both nations will keep cementing the bonds of friendship that have been nurtured over the years.

**<><>RAHISUDDIEN/1707**

**PKM :: KAVITA EP-I 15.08.2024**

**Markets Closed Holiday**

Domestic markets were closed today on account of public holiday. The markets will resume trading on Friday, August 16. Meanwhile, the markets ended marginally higher in the volatile session yesterday. The Sensex gained 149 points or 0.19 percent to close at 79,105 yesterday. And the Nifty ended up 5 points to 24,143.

**<><><>SATYAM/MM/1742HRS**

**PKM EP-I 15.08.2024**

**PM-OLYMPIC CONTINGENT**

Prime Minister Narendra Modi met Indian Olympic Contingent that participated in the Paris Olympics at his residence today in New Delhi. The Prime Minister also interacted with the players. Union Minister of Youth Affairs and Sports, Dr Mansukh Mandaviya and Indian Olympic Association President P T Usha were also present at the Prime Minister's residence during the interaction. The Indian athletes secured a total of six medals during their campaign at the Paris Olympics, with medals won by Manu Bhaker, Sarabjot Singh, Swapnil Kusale, the Indian men's Hockey team and Neeraj Chopra.

**<><>ANAND/SAKLEN/1700**

**PKM EP-I 15.08.2024**

**JAISHANKAR - KUWAIT**

External Affairs Minister, Dr S Jaishankar will be on an official visit to Kuwait on 18th of this month. During the visit, Dr Jaishankar will meet his counterpart, Abdullah Ali Al-Yahya. He is also expected to call on the leadership of Kuwait. Dr Jaishankar's Visit will enable both sides to review various aspects of bilateral relations between the two countries including political, trade, investment, energy, security, cultural, consular and people-to-people contacts. The two sides will also exchange views on regional and international issues of mutual interest.

**<><>SAKLEN/1659**

**PKM :: MEENU EP-I 15.08.2024**

**ASSAM SEARCH OPERATION**

In Assam, security forces carried out searches at several places across the state today after the banned outfit ULFA claimed to have planted bombs in 24 places. However no untoward incident has been reported so far. DGP G.P Singh said that suspicious articles have been found at some places including Guwahati. He said that the materials have been sent for forensic examination. The banned outfit released a statement to media stating that the bombs have been planted at several places across the state. Following this, police swung into action and spotted those materials. Chief Minister Himanta Biswa Sarma urged the outfit to resolve issues through dialogue.

<>**MANAS/MAIL/GUWAHATI/MAIL/1801HRS.**